ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శనివారం | 08 జూన్, 2024 | పేజీలు : 3

## కావ్యకు సన్మానం



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** వరంగల్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా ఘన విజయం సాధించిన డాక్టర్ కడియం కావ్యను శుక్రవారం హన్మకొండ సీపీఐ పార్టీ కార్యాలయంలో సీపీఐ పార్టీ నాయకులంతా మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీపీఐ పార్టీ నాయకులు కావ్యకు పూలబొకే అందించి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు పాతూరి సుగుణమ్మ, సీపీఐ జిల్లా నాయకుడు బండ రాజ్‌కుమార్, సీపీఐ పార్టీ మండల కార్యదర్శి, జిల్లా సహాయ కార్యవర్గ సభ్యుడు కావటి యాదగిరి పాల్గొన్నారు.

# అవకతవకలకు తావివ్వొద్దు

### గ్రూపు-1 పరీక్షకు సిద్దిపేట జిల్లాలో 21 కేంద్రాలు- 8,223 అభ్యర్థులు

### జిల్లా కలెక్టర్ మనుచౌదరి





**ప్రజాపక్షం/ సిద్దిపేటప్రతినిధి :** గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణలో ఏలాంటి అవకతవకలకు జరుగకుండ పకడ్బందీగా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ మనుచౌదరి ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ గ్రూపు 1 పిలిమ్స్ ఎగ్జామ్స్ నోడల్ అధికారి గరిమా అగర్వాల్ ఆధ్వర్యంలో గ్రూప్ 1 పరీక్షల నిర్వహణపై రూట్ అధికారులు,డిపార్టుమెంట్ అధికారులు, ఐడేంటిఫికేషన్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ టిజిపిఎస్సీ గ్రూప్ 1 పిలిమ్స్ పరీక్ష ఈ నెల 9 ఆదివారం ఉన్నందున శనివారం ఉదయంలోగా జిల్లాలో 21 పరీక్ష కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు.డిపార్టుమెంట్ అధికారులు అన్ని పరీక్ష కేంద్రాలను సందర్శించి పరీక్ష కేంద్రాల్లో సిసి కెమెరాల ఏర్పాటు, పరీక్ష కేంద్రంలో రక్షణ ఏర్పాట్లు, విద్యుత్,మరుగుదొడ్లు , ఫర్నిచర్, తాగునీరు తదితర ఏర్పాట్లు పరిశీలించి పరీక్ష కేంద్రం సూపరింటెండెంట్ తగు సూచనలు, సలహాలు ఇవ్వాలన్నారు. రూట్ ఆఫీసర్లు ఇప్పటికే పరీక్ష కేంద్రాలకు చేరటంపై మాక్ డ్రిల్ చేసినందున పరీక్ష రోజు ఉదయం 5.30 గంటలకుపరీక్ష మెటిరియల్ ఉన్న స్ట్రాంగ్ రూమ్‌కు వెళ్లి సామాగ్రిని ఫైలట్, ఎస్కార్ట్ వాహనాలతో గట్టి పోలీసు బందోబస్తుతో వెళ్లి పరీక్ష కేంద్రాల్లో చీప్ సూపరంటెండెంట్‌కు అందించాలన్నారు. పరీక్ష ఆనంతరం మళ్లీ ఎస్కార్ట్ వాహనంతో స్ట్రాంగ్ రూంకు పరీక్ష మెటిరియల్‌ను చేరవేయాలన్నారు.

**సంగారెడ్డి ప్రతినిధిః** గ్రూప్ 1 పరీక్ష నిర్వహణకు పక్కాగా నిర్వహించాలని, నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలని, స్థానిక సంస్థల అదనపు కలెక్టరు చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేటు సమావేశ మందిరంలో గ్రూప్ 1 పరీక్ష నిర్వహణ కొరకు నియమించిన పరిశీలకులతో శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. పరిశీలన అధికారులకు గ్రూప్ 1 పరీక్ష నిర్వహణపై జరిగిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ టీజిపిఎస్‌సి ద్వారా ఈ నెల 9న నిర్వహించబడుతున్న గ్రూప్ 1 పరీక్ష ఏర్పాట్లు పక్కాగా నిర్వహించాలని, పరీక్ష వ్రాసి అభ్యర్థులకు ఏలాంటి అసౌకర్యం కలుగకుండా పరీక్షా కేంద్రాలలో అన్ని వసతులు ఉండాలని ఆదేశించారు. చీప్ సూపరింటెండెంట్లు పరీక్ష నిర్వహణ చేపట్టాలని డిపార్మెంట్ ఆపీసర్లు కేంద్రాలలో సీటింగ్ ఆరేంజ్మెంట్ వసతులు పరివీలంచాలని ఆడ ,మగ అభ్యర్థులకు విడి విడిగా తనిఖీ ఏర్పాట్లు చేయాలని, ఇతరులను అనుమతించవద్దని, ప్లయింగ్ స్క్వాడ్స్ యాక్షన్ ప్లాన్ కార్యాచరణతో పరీక్షాల కేంద్రాలను పరిశీలించాలని, మోబైల్ పోన్లకు అనుమతి లేదని తెలిపారు. అందరూ సహకరించాలన్నారు.

- ఇంటర్ వరకు చదివిన వారినే సహాయకులుగా నియమించండి
- ఎస్కార్ట్ వాహనంతో స్ట్రాంగ్‌రూమ్‌కు పరీక్షా పత్రాలు చేర్చండి
- పరీక్ష హాలులోకి ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించబడవు.. అందరూ సహకరించగలరు

# సాగునీటి కోసం వినతి

### మంత్రి సీతక్కకు బ్రహ్మరథం పట్టిన కోనాపురం రైతులు



**ప్రజాపక్షం/కొత్తగూడ:** శుక్రవారం మండలంలో రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీణాబివృద్ధి మరియు మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి సీతక్క సుడిగాలి పర్యటన చేశారు.మండలంలోనిమోకాళ్ళపల్లిలో పెద్దమ్మ తల్లి పండుగకు హజరయ్యిపూజలు చేశారు. అనంతరం ఎంచగూడెంలో కాంగ్రెస్‌కార్యకర్త ఇటివల మృతి చేందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు. సాదిరేడ్డి పల్లి,కోనాపూరంలలో పర్యటించారు.కోనాపూరం రైతులు పాఖాల చేరువు నుండి వ్యవసాయ నీరు అందించేందుకు కృషి చేయాలని మంత్రి సీతక్కకు వినతి పత్రం అందచేశారు. స్పందించిన సీతక్క కొత్తగూడ, గంగారం రైతుల బాగు కోరకు కృషి చేస్తానని తెలిపారు. పార్టీ మండల అద్యక్షుడు వజ్జ సారయ్య, కాంగ్రెస్‌నాయకులుచల్లానారయణరేడ్డి, ఎంపీపీ బానోతు విజయ, జడ్పిటీసీ పుష్పలత, డిసీసీ కార్యదర్శి రూప్‌సింగ్, నాయకులు జనార్ధన్‌రెడ్డి, లావణ్య వేంకన్న, మొగిలి, మదుసుదన్‌రెడ్డి, కాంగ్రెస్ యూత్ నాయకులు నోములు ప్రశాంత్, సల్మాన్ పాషా, ప్రశాంత్‌రెడ్డి పాల్గోన్నారు.

# రేవంత్..తప్పుడు మాటలొద్దు



### ఎఫ్‌డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

**ప్రజాపక్షం/గజ్వేల్:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తప్పుడు మాటలు మానుకోవాలని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి హితవు పలికారు. శుక్రవారం గజ్వేల్ లో మున్సిపల్ వైస్ చైర్మన్ జకీయొద్దిన్, జెడ్పిటిసి డాక్టర్ మల్లేశంలతో కలిసి విలేకరుల సమావేశంలోమాట్లాడారు. గజ్వేల్ నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రాంరెడ్డికి 20 వేల మెజారిటీ రావడం పట్ల ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సిద్దిపేటలో మాజీ మంత్రి హరీష్ రావు బిజెపి కి మద్దతుగా బిఆర్ఎస్ ఓట్లను మళ్లించినట్లు సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించడం సిగ్గుచేటని నిలదీశారు. అయితే మహబూబ్ నగర్ లో బిజెపి అభ్యర్థి డీకే అరుణను ఆయన గెలిపించినట్లుగా తాము భావించుకోవాలా? అని ప్రశ్నించారు. ముఖ్యంగా గజ్వేల్ నియోజకవర్గంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ఇక్కడి కాంగ్రెస్ నేతలు కృషి చేయాలని సూచించారు. చేపట్టే అభివృద్ధి పనులకు తమ పూర్తి సహకారం ఉంటుందని, బస్టాండ్ నిర్మాణం, యూజిడి, రింగ్ రోడ్డు పనులు పూర్తి చేయించాలని కోరారు. ఆరునెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల విశ్వాసం కోల్పోయినట్లు విమర్శించారు. జెడ్పిటిసి డాక్టర్ మల్లేశం, మాజీ జెడ్పిటిసి ఎల్లయ్య, కౌన్సిలర్లు గోపాల్‌రెడ్డి, ఉప్పల మెట్టయ్య, అత్తెల్లి శ్రీనివాస్ గుప్త, బొగ్గుల చందు, పట్టణ పార్టీ అధ్యక్షులు నవాజ్ మీరా, నేతలు విరాసత్ అలీ, శ్రీనివాస్ రెడ్డి, దయాకర్ రెడ్డి, నర్సింగరావు, భూపాల్ రెడ్డి, పొన్నాల కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# 20లోగా పనులు పూర్తి చేయాల్సిందే



ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి : అమ్మ ఆదర్శ పాఠశాలల కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన పనులను ఈనెల 20లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ మనుచౌదరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో పంచాయతీ ఇంజనీరింగ్ అధికారులు ఈడబ్లుఐడిసి ఇంజనీర్లు, విద్యాశాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమవేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు మెరుగుపర్చేందుకు అమ్మ ఆదర్శ పాఠశాలల కార్యక్రమం జిల్లాలో 814 పాఠశాలల్లో విద్యుత్ , తరగతి గదులు, మరుగుదొడ్లు. కిషన్‌షెడ్లు, ప్రహారిగోడల మరమ్మతుల పనులు చేపట్టినట్లు తెలిపారు. పాఠశాల పున:ప్రారంభం కావటానికి ఇంకా ఐదు రోజుల సమయం ఉన్న ఇప్పటికే 176 పాఠశాలల్లో నిర్మాణ పనులు పూర్తయి మిగత పాఠశాలల్లో చేపట్టిన పనులు కాకపోవటంపై పంచాయతి రాజ్, ఈడబ్లుఐడిసి ఇంజనీరింగ్ అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. నిర్మాణం చివరి దశలో ఉన్న పాఠశాలలకు రంగులు వేసి 12లోగా అందించాలన్నారు. అలాగే మిగత పాఠశాలలకు ఈనెల 20 తేదీలోగా 100 శాతం పనులు పూర్తి చేయాలన్నారు. పనులు పూర్తి చేయని అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థులు సౌకర్యవంతంగా చదువుకునేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. 32 కోట్ల రూపాయల అంచన వ్యయంతో పనులు చేపట్టగా ఇప్పటికే 8 కోట్ల రూపాయలను చెల్లించటం జరిగిందన్నారు. మహిళ స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో పనులు చేపట్టి నిర్మాణ ప్రగతి సరిగా లేని పాఠశాలల, అసలే పనులు ప్రారంభించని పాఠశాలలు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారితో కలసి సందర్శించి త్వరగా నిర్మాణం పూర్తయ్యేలోగా చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డిని ఆదేశించారు. పంచాయతీ రాజ్ ఈఈ, డిఈ, ఎఈలు, ఈడబ్లుఐడిసి ఈఈ,విద్యాశాఖ సెక్టోరల్ అధికారి రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి చామలను కలిసిన నాయకులు



ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి : ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి ఎంపిగా చామల కిరన్‌కుమార్‌రెడ్డి గెలుపొందగా శుక్రవారం కాంగ్రెస్ నాయకులు, ప్రముఖ వైద్యులు డాక్టర్ సిహెచ్ రాజమౌళి ఆధ్వర్యంలో పలువురు హైదరాబాద్‌లోని పెద్ద అంబర్‌పేట ఎంపి క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పూజబొకేలు అందజేసి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా అఖండ మెజార్టీ వచ్చే విధంగా కృషి చేసిన కాంగ్రెస్ నాయకులను చామల అభినందించారు. కిరన్‌కుమార్‌రెడ్డిని కలిసిన వారిలో డాక్టర్ సిహెచ్ రాజమౌళి, మోర్తాల ప్రభాకర్, దోర్నాల వెంకటేశ్వర్లు, మచ్చ బాల్‌నర్సయ్య, నల్ల సూర్య, తదితరులు పాల్గొన్నారు. మునుగోడు ఎంఎల్‌ఎ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ మాజీ చైర్మన్ వేమళ్ల సత్యనారాయణరెడ్డి, వైస్ చైర్మన్ కంచె రాములు, మద్దూర్ జడ్‌పిటిసి గిరి కొండల్‌రెడ్డితో పాటు పలువురు చామల కిరన్‌కుమార్‌రెడ్డిని కలిశారు.

## భద్రకాళి సన్నిధిలో మంత్రి కొండా సురేఖ



ప్రజాపక్షం/ఖిలా వరంగల్/హన్మకొండటౌన్ః వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానాన్ని తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రి కొండా సురేఖ సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన మంత్రికి ఆలయ కార్య నిర్వహణాధికారి, సహాయ కమిషనర్ శేషుభారతి, ప్రధానార్చకులు భద్రాకాళి శేషులు మంగళవాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా ఆది శంకరాచార్యులను, వల్లభ గణపతిని దర్శించిన అనంతరం ఆలయంలోకి ప్రవేశించి మంత్రి అమ్మవారికి గజమాలలు, పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం కొండా సురేఖ అమ్మవారికి ఓడి బియ్యం పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజానంతరం ఆలయ మహా మండపంలో మంత్రికి ప్రధానార్చకులు భద్రకాళి శేషు ఆధ్వర్యంన అర్చకులుమహాదాశీర్వచనంనిర్వహించి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలోదేవాదాయశాఖవరంగల్ జిల్లా సహాయ కమిషనర్ రామల సునీత, పర్యవేక్షకులు వీర స్వామిలు, దేవాదాయ సిబ్బంది, మాజీ ధర్మకర్త తొనుపునూరి వీరన్న, తదితరులు ఉన్నారు.

## పార్టీలకు అతీతంగా అభివృద్ధి సాధించాం




ప్రజాపక్షం/జగదేవ్‌పూర్: ఐదు సంవత్సరాలుగా రాజకీయా పార్టీలకు అతీతంగా మండలంలో ఎంతో అభివృద్ధి సాధించామని ఎంపిపి అధ్యక్షులు బాలేషంగౌడ్, సుధాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఎంపిపి అధ్యక్షతన ఇరిగిన మండల సమావేశంలో అయా ప్రభుత్వ శాఖల ప్రగతిపై చర్చించారు. ఈ సందర్భంగా ఎంపిపి బాలేషం గౌడ్, జడ్పీటిసి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి పనులకు ప్రభుత్వం విడుదల చేసిన నిధుల పంపకాలలో గౌరవ ఎంపిటిసిలు సహకరించిన తీరుపై వారు అభినందించారు. ఎంపిటిసిలు, అధికారులు అందించిన సహకారంతో మండలంలో పలు అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. చివరి మండల సమావేశం కావడంతో ఎలాంటి చర్చలు, విమర్శలు లేకుండానే మండల సమావేశం ముగించారు. అంతకు ముందు అయా శాఖలకు సంబందించిన నివేదికలను అధికారులు చదివి వినిపించారు. ఎంపిడిఒ యాదగిరి, తహసిస్దార్ కృష్ణమోహన్, పిఏసిఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల నివారణపై అవగాహన



ప్రజాపక్షం/హన్మకొండటౌన్ : సీజనల్ వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని జీడబ్ల్యూఎంసీ బయాలజిస్ట్ మాధవరెడ్డి అన్నారు. బల్దియా వ్యాప్తంగా 66వ డివిజన్‌లో శుక్రవారం ఫ్రైడే డ్రైడే సందర్భంగా దోమల నివారణ చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందుస్తు చర్యల్లో భాగంగా 10వారాలు దోమ లార్వాలు వృద్ధి చెందకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని, కార్యక్రమంలో భాగంగా మలేరియా ఫీల్డ్ వర్కర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి ఇళ్లలో నిల్వ ఉన్న నీటిని తొలగించడంతో పాటు నీరు నిల్వ ఉన్న మురికి కుంటల్లో, ఓపెన్ ప్లాట్స్, నీరు నిల్వ ఉన్న గుంటల యందు సుమారు 360 ఆయిల్ బాల్స్‌ను వేయడంతో ఎంఎల్ఓ ఆయిల్ క్రోమో పాస్‌ను పిచికారి చేయడం జరిగందన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఇన్స్పెక్టర్లు బలభద్ర రవి, మధూకర్, హెల్త్ అసిస్టెంట్లు రమేశ్, ప్రకాష్, సంపత్, శ్యాం, శివకుమార్, శ్రవణ్‌కుమార్, మల్లేశం, శ్రీనివాస్, అజీ, పాశం రవి, మహమ్ముద్, యూఎంఎస్ ఫీల్డ్ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## అందుబాటులో విత్తనాలు



ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి : జిల్లాలో అన్ని రకాల పంట విత్తనాలు అందుబాటులో ఉన్నాయని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వినోద్‌కుమార్ తెలిపారు. గురువారం ఆయన పలు ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వానాకాలం సీజన్‌కు జిల్లాలో 3లక్షల 25వేల పత్తి విత్తన ఫ్యాకెట్లు అవసరం ఉండగా 3లక్షల ఫ్యాకెట్లు అందుబాటులోకి రాగా సుమారు లక్షా 25వేల ఫ్యాకెట్లు రైతులు కొనుగోలు చేశారన్నారు. ప్రస్తుతం లక్షా 75వేల విత్తన ప్యాకెట్లు వివిధ ఫర్టిలైజర్ షాపుల్లో అందుబాటులో ఉన్నాయన్నారు. రైతులు ఎలాంటి ఆపోహలకు వెళ్లొదని, తమకు అవసరమైన పత్తి విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. ఎరువులు కూడా సంవృద్ధిగానే అందుబాటులో ఉన్నాయని, యూరియా20.700 మెట్రిక్ టన్నులు డిఎపి 1350 మెట్రిక్ టన్నులు, కాంప్లెక్ ఎరువులు 5400 మెట్రిక్ టన్నులో అందుబాటులో ఉన్నాయన్నారు. విత్తనాలు, ఎరువుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేవని తెలిపారు.

## 'బేటీ బచావో.. బేటా పడావో'



ప్రజాపక్షం/సంగారెడ్డిప్రతినిధిః జిల్లా మహిళా సాధికారిత కేంద్రం ఆద్వర్యంలో బేటీ బచావో.. బేటీ పడావో లో భాగంగా కంది అంగన్వాడీ సెంటర్ లో బేటీ జన్మోస్తవ్ కార్యక్రమాన్ని నిర్వహించి బాలిక పేరు మీద మొక్క నాటం జరిగింది. కింది ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లింగ నిష్పత్తి సమానత్వం మహిళ చట్టాల ఆడపిల్లలా ప్రాముఖ్యత విద్యను, బాల్య వివాహాల వంటి అంశాలను తెలియజేశారు.ఐసిడిఎస్ సూపర్వేజర్ విశ్వనేత మహిళా సాదికారిత కేంద్రం కో ఆర్డినేట్ పల్లవి మెడికల్ ఆఫీసర్ రమామని వైద్య సిబ్బంది జెండర్ స్పెషలిస్ట్ ,విశాల ,ఆశలు, అంగన్వాడీ టీచర్ తదితరులు పాల్గొన్నారు.

## యువతకే ప్రాధాన్యం

ప్రజాపక్షం/ నర్సంపేట: నర్సంపేట నియోజకవర్గం త్వరలో రానున్న గ్రామపంచాయతీ, మున్సిపాలిటి ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో యువతకే పెద్ద ఎత్తున అవకాశం కల్పించడం జరుగుతుందని వరంగల్ జిల్లా బిజెపి నాయకులు డాక్టర్ గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి అన్నారు. నర్సంపేట పట్టణంలోని మూడవ వార్డు వల్లబ్‌నగర్‌కు చెందిన యువకులు, మహిళలు పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి బిజెపిలో చేరారు. వారికి పార్టీ కండువాలను గోగుల రాణాప్రతాప్‌రెడ్డి కప్పి సాధారంగా ఆహ్వానించారు.ఆయనమాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో, నర్సంపేట నియోజకవర్గంలో యువతకు బిజెపి పార్టీ మాత్రమే ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకుపెద్దపీట వేస్తామన్నారు. నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధిలో క్రీయశీలపాత్రపోషిస్తున్నామని తెలియజేయడం జరిగిందన్నారు. నియోజకవర్గ కన్వీనర్ వడ్డెపల్లి నర్సింహారాములు, మహబూబాబాద్ పార్లమెంట్ కోకన్వీనర్ కట్ల రామచందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు శీలం రాంబాబు, కౌన్సిలర్ కవిత వీరన్న, పట్టణ కార్యదర్శి గూడూరు సందీప్, కొంకిస విఘ్నేష్, నాగేందర్, ఠాకూర్ ప్రతిక్ష సింగ్, చిలువేరు అన్వేష్, భవాని, శంకర్, సామల ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.



## గొప్ప మెజారిటీతో గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు

### బిజెవైఎం మండల అధ్యక్షులు రాంబాబు



ప్రజాపక్షం/కమలాపూర్ః కరీంనగర్ పార్లమెంట్ సభ్యునిగా బండి సంజయ్ కుమార్ ని గెలిపించిన మండల అధ్యక్షులు పుస్కూరి రాంబాబు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా బిజెవైఎం మండల అధ్యక్షులు మాట్లాడుతూ.... జనం కోసం... జనం నుంచి వచ్చిన.... జనం మెచ్చిన నేత జన హృదయ విశ్వాసం, విజేత ఆయన పేరు ప్రభంజనం ...ఆయన ఎక్కడికి వెళ్ళిన జనం నిరంతరం హిందువుల హృదయ గలం మరోసారి కరీంనగర్ గడ్డపై కాషాయపు జెండాను రెపరెపలు ఆడిస్తున్న కమల దళపతి హిందుత్వమే ఏజెండా అని, ప్రతి హిందూ కష్టాలలో పాలుపంచుకునే వ్యక్తి బండి సంజయ్ దేశానికి దేశానికి మోడీ కరీంనగర్ కు బండి అనే నిదానంతో యువత , ప్రజలు కరీంనగర్ పార్లమెంట్ గొప్ప మెజార్టీతో గెలిపించినందుకు వారికి పేరుపేరునా కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.


# పరీక్షా కేంద్రాల వద్ద 144వ సెక్షన్ అమలు

జిల్లా ఎస్పి కిరణ్ ఖరే



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిజిపియస్సి) ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రూప్ I ప్రిలిమినరీ పరీక్షకు పోలీసు శాఖ తరపున్న అన్నిరకాల భద్రత పరమైన ఏర్పాట్లు చేసినట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 17 సెంటర్లలో మొత్తం 4473 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారని, పరీక్షకు వచ్చే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు చేపట్టామని, పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుదని, పరీక్ష కేంద్రం పరిసర ప్రాంతాలలో సభలు, ఊరేగింపులు, ర్యాలీలు లాంటివి నిర్వహించ కూడదని, అనవసరంగా గుంపులు గుంపులుగా ఎవ్వరూ కూడా పరీక్ష కేంద్రం పరిసరాలలో తిరగటానికి అనుమతి లేదన్నారు. పరీక్షా కేంద్రం పరిసర ప్రాంతాల్లో ఎలాంటి జిరాక్స్ షాపులు తెరిచి ఉంచరాదని షాపు యజమానులకు సూచించారు. బయోమెట్రిక్ విధానం ద్వారా అటెండెన్స్ తీసుకోవడం జరుగుతుందని, అభ్యర్థులు బయోమెట్రిక్, వెరీఫికేషన్ సిబ్బందికి సహకరించవలసిందిగా ఎస్పి కోరారు.

## గుంజేడు 'ముసలమ్మ' భక్తులపై తేనెటీగల దాడీ



**ప్రజాపక్షం/కొత్తగూడ:** గుంజేడు ముసలమ్మ జాతరకు వచ్చిన భక్తులపై శుక్రవారం తేనెటీగల దాడీ జరిగింది. వివరాల్లోకి వెలితే శుక్రవారం గుంజేడు ముసలమ్మ జాతరకు వచ్చిన భక్తులు ముసలమ్మతల్లిని దర్శించుకుని పక్కనే ఉన్న అడవిలో వంటలు చేస్తుండగా పోగలతో ఒక్కసారిగా చెట్టు మిద ఉన్న తేనుటీగలు దాడీ చేశాయి. వచ్చిన భక్తులు అక్కడి నుండి పరుగులు తియగా 20 మందికి పైగా గాయలపాలయ్యారు. అందులో నలుగురు చిన్నారులు ఉన్నారు. కొందరు కొత్తగూడ ప్రాథమిక కేంద్రానికి, మరికొందరు నర్సంపేట ఏరియా అసుపత్రిలో చేరారు.

## గో హత్య నిషేధ చట్ట ప్రకారం చర్యలు



**ప్రజాపక్షం/పాపన్నపేట:** గోహత్య నిషేధ చట్ట ప్రకారం గో హత్య చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని విశ్వహిందూ పరిషత్ బజరంగ్‌దళ్ మండల అధ్యక్షుడు బోల కృష్ణ అన్నారు. శుక్రవారంనాడు గో హత్యలు నిషేధించాలంటూ పాపన్నపేట ఎస్సై నరేష్, తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ విజయలక్ష్మి కి వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ, హిందువుల ఆరాధ్య దైవమైన గోమాతను కొందరూ చంపడం జరుగుతుందని వారిపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. గోహత్య నిషేధ చట్టం ప్రకారం తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా గోరక్ష ప్రముఖ్ చరణ్, గోరక్ష సహ ప్రముఖ్ గోపి, సభ్యులు ప్రసాద్ శివ, దుర్గ, ప్రవీణ్, నరేష్, పవన్ తదితరులు ఉన్నారు.

## 10 నుండి ప్రజావాణి కార్యక్రమం



**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి:** ప్రజాసమస్యల సత్వర పరిష్కారం కోసం సోమవారం ఐసిసి సమదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఈ నెల 10వ తేది నుండి యదావిధిగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఒక ప్రకటనలో తెలిపారు. పార్లమెంటు ఎలక్షన్ష సందర్భంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉండడంతో ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం పార్లమెంటు ఎన్నికల ప్రక్రియ ముగిసినందున ప్రజావాణి కార్యక్రమం తిరిగి యధావిధిగా కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య




**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నారని తిమ్మంపేట జిల్లా పరిషత్ పాఠశాల హెచ్ఎం మంగు జయప్రకాశ్ అన్నారు. శుక్రవారం మండలంలోని తిమ్మంపేట గ్రామంలో గల ఆచార్య జయశంకర్ సర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా రెండో రోజు విస్తృతంగా ప్రచారం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంగు జయప్రకాశ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు కొండ రవి, కవిత, శ్రీనివాస్ రావు, సునీత దేవి, మంజుల, జహీరుద్దీన్ విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు 15 మంది పాఠశాలలో చేరికలు జరిగాయి. ఈ బడి బాట కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల మాజీ చైర్మన్ కుంభోజు మహదేవులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి చైర్‌పర్సన్ ఇల్లందుల భాగ్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# నియామకం పట్ల కృతజ్ఞతలు



**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** మండల కేంద్రంలోని ఎస్సీ కులానికి చెందిన కులపెద్ద మనుషులుగా ప్యాట నరేష్, గట్టగల్ల యాదయ్యలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తమ ఏకగ్రీవానికి సహకరించినందుకు గ్రామంలోని సమస్యల పరిష్కారానికి వారు కృషి చేస్తామన్నారు. తమ నియామకానికి సహకరించిన ఎస్సీలకు, గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. గట్టగల్ల రాములు, గోనింటి స్వామి, గట్టగల్ల పెద్దరాజయ్య, గట్టగల్ల రవి (విలేకరి), గట్టగల్ల మహేందర్ (రైల్వే), గట్టగల్ల పెద్దరాజయ్య, గట్టగల్ల సురేష్, గట్టగల్ల రమేష్, దేవయ్య, పాలసెంటర్ చైర్మన్ మేడ తిరుమలయ్య, కొమురయ్య, గట్టగల్ల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.


## కుల గణన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి



**ప్రజాపక్షం/పాపన్నపేట:** రాష్ట్రంలో కులగణన చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. రాష్ట్రంలో జనాభా ప్రాదిపదిన కులగణన చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్నారు. గతంలోనే కేసీఆర్ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించిన విషయం గుర్తు చేశారు. జనాభాలో ప్రస్తుతం 42శాతానికి పైగా బీసీలు ఉన్నారు.

## ఇష్టానుసారంగా పార్కింగ్‌లు

వాహనదారులకు ఇబ్బందులు



**ప్రజాపక్షం/నెక్కొండ:** నెక్కొండ పట్టణ కేంద్రంలో ప్రధాన రహదారిపై ఆటోలు, ప్రయివేట్ వాహనాలు, ఇష్టానుసారంగా పార్కింగ్ చేయడంతో ఆర్‌టిసి బస్సులు లారీలకు వాహనదారులకు నిత్యం ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. పోలీసులు ఎన్ని పర్యాయాలు చెప్పినా కౌన్సిలింగ్ ఇచ్చిన వాహనదారుల్లో మార్పు రాలేదు. రు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే సకల ప్రయోజనాలు

టిపిటిఎఫ్ రాష్ట్ర నేత

తిరుపతిరెడ్డి




**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య లభిస్తుందని, నిపుణులైన ఉపాధ్యాయులు భోదిస్తారని, ఇంగ్లీష్ మాధ్యమంలో విద్య లభిస్తుందని టిపిటిఎఫ్ రాష్ట్ర సీనియర్ నాయకులు తిరుపతిరెడ్డి అన్నారు. జయశంకర్ బడి బాట కార్యక్రమంలో ప్రభుత్వ నూతనోన్నతపాఠశాల ఉపాధ్యాయ బృందం కలసి హనుమాన్ నగర్, గుండ్ల చెరువులో బడిబాట కార్యక్రమం నిర్వహించారు.ఇ ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు ప్రభుత్వం కల్పించే సౌకర్యాలు ఉపయోగించుకోవాలన్నారు. మా పాఠశాలల్లో నాణ్యమైన విద్య, ఉచిత పుస్తకాలు, నోట్‌బుక్ ఉచిత యూనిఫాం, పౌష్టికాహారం, ఎన్‌సిసి,క్రీడలు అందుబాటులో ఉన్నాయన్నారు. విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలన్నారు. ఉపాధ్యాయులు గీతాదేవి, వెంకటరమణ, రవీందర్‌రెడ్డి, దుర్గయ్య, శ్రీదేవి. పద్మ, తిరుమల్‌రెడ్డి, లలిత, మల్లేశం, రాజు పాల్గొన్నారు.

## ఇద్దరికి జైలుశిక్ష

**ప్రజాపక్షం/నెక్కొండ:** డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరికి జైలు శిక్షణ పడినట్లు నెక్కొండ ఎస్ఐ మహేందర్ తెలిపారు. మోడల్ స్కూల్ వద్ద మార్చి 13,మే28తేదీలలో వాహనాల తనిఖీలు చేస్తుండగా మండే వెంకటేశ్వర్లు,బొంతఅనిల్ అనే ఇద్దరు వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుపడ్డారు.తాగి డ్రైవింగ్ చేసారని, వారిని శుక్రవారం నర్సం పేట మెజిస్ట్రేట్ సెకండ్ క్లాస్ ఏ వెంకటేశ్వర్లు ముందు హాజరు పరచగా ఒకరికి మూడు రోజుల, మరొక్కరికి రెండు రోజుల జైలు శిక్ష విధించారు.

## సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తికి స్వాగతం



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై జ్యుడిషియల్ ఎంక్వయిరీ చేయటంలో భాగంగా జయశంకర్ భూపాల్‌పల్లి, పెద్ద పల్లి జిల్లాలకు వెళ్తూ..స్వల్ప విరామం కోసం సిద్దిపేట మినర్వ హోటల్‌లో ఉన్న సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పినాక చంద్రఘోష్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి స్వాగతం పలికారు. ఇరిగేషన్ ఈఎన్‌సి హరిరామ్ ఉన్నారు.